డ్రెయినేజీలు లేక అవస్థలు

- కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డు వెంట నిర్మించని మురుగు కాల్వలు
- రోడ్లపైనే పారుతున్న మురుగునీరు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పోలీస్‌స్టేషన్ ఎదుట పేరుకుపోయిన మురుగు



రామన్నపేట : పాత డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట

రామన్నపేట : మండల కేంద్రం నుంచి కొమ్మాయి గూడెం వెళ్లే రోడ్డు వెంట మురుగు కాల్వలు నిర్మించ లేదు. అయితే ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ అవి నిండి మురుగు నీరంతా రోడ్డుపైన పారుతుంది. దీంతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ దిశగా ఆలోచించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ముక్కు మూసుకోవాల్సిందే..

రామన్నపేట మండలకేంద్రం నుంచి కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డు వెంట పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ అతిథి గృహం, నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయం, ప్రైవేటు ఆస్పత్రిలు కలవు. సినిమా టాకీస్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా నివాసగృహాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో మురుగు కాల్వలు నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతుంది. పాత డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట విశాలంగా ఏర్పాటు చేసిన ఇంకుడుగుంత సైతం నిండి మురుగునీరు రోడ్డు మీదకు వస్తున్న పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో ఇంకుడు గుంతలలో నీరు ఇంకక గెస్టహౌజ్ వరకు మురుగు నీటితో కంపుకొడుతుందని పలువురు వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లే సమయంలో ముక్కు మూసుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

మురుగు కాల్వ నిర్మాణంతోనే..

సినిమా టాకీస్ నుండి ఎల్లమ్మగుడి సమీపంలోని మెయిన్‌డ్రైన్ వరకు లేదా వెంకటరామయ్య చెరువులోకి వరదనీరు వెళ్లే కాలువ వరకు సుమారు 800 మీటర్ల పొడవు మురుగు కాల్వ నిర్మించినట్లయితే సమస్యకు శాశ్వత పరిష్కారం ల భిస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డు వెంట మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగంతా రోడ్డుపై పారుతుంది. రోడ్డుపై వాహనాలు వెళ్లినప్పుడు చిలికి మీదపడుతుంది. మురుగునీరు దుస్తుల మీద పడుతుండడంతో కాలనీ వాసులతోపాటు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కారానికి పాలకులు చొరవ చూపాలని కోరుతున్నాం.

–ఎర్ర రమేష్, కొమ్మాయిగూడెం

డ్రెయినేజీలు నిర్మించాలి



మురుగు కాలువ లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. రెండు ఇంకుడు గుంతలు తీసిన సరిపోవడం లేదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా నీరు రోడ్డుపైకి వెళ్తుంది. కాలనీలోని అన్ని కుటుంబాలకు ఇదే సమస్య. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మురుగు కాల్వలు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని కోరుతున్నాం.

– ఎస్‌కే చాంద్, కాలనీవాసి

క్లుప్తంగా

రేషన్ డీలర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం, ఆరెగూడెం, దాచారం గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తహసీల్దార్ షేక్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గుండాల : మండలంలోని గంగాపురం, తుర్కలశాపురం గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి.జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

బొమ్మలరామారం : ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. పందుల పెంపకానికి ఎరుకలి కులస్తులకు స్థలాలు ఇవ్వాలని కోరుతూ గురువారం తహసీల్దార్ పద్మ సుందరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, యాదయ్య, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు గండు నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సింహ, నారాయణపురం, నాంపల్లి, చండూర్ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల వెంకటయ్య, వినోద్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



చెక్కులు పంపిణీ చేస్తున్న పంగ కిషన్

ఆలేరురూరల్ : కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్‌టీయూ పెయింటర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంగ కిషన్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో లేబర్ కార్డు ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డును కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేములు మారయ్య, బీఆర్ఎస్‌కేయూ జిల్లా అధ్యక్షుడు కందుల శంకర్, మొహినుద్దీన్, పంగ దశరథ, సుంచు మహేందర్, గ్యాదపాక బాబు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరురూరల్ : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు, రేషన్‌కార్డులను మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని అన్నారు. ఉపాధి కూలీలకు రోజువారి కూలీగా రూ.600 పెంచాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కనకయ్య, రాజారెడ్డి, బొడ్డు ఆంజనేయులు, పల్లె శ్రీను, తెడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పూజిత చికెన్ సెంటర్, బహుజన ప్రజాశక్తి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తండ వెంకటేశం, పానమోని శ్రీశైలం, కొయ్యడ నర్సింహ, బాల్‌నర్సింహ, తండ నర్సింహ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్ల లక్ష్మణ్

ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు ఇవ్వాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి : ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వడపర్తి గ్రామంలోని ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా కూలీలకు సంబంధించిన డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో ఉపాధి కూలీలకు పార, గడ్డపార, తట్టలు, సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారని ప్రస్తుతం వాటిని రద్దు చేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, మైసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్య, కూలీలు మౌనిక, సరళ, స్రవంతి, బాలమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య డిమాండ్ చేసశారు. గురువారం ఆరూర్ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత పాటించకపోవడంతో కొద్దిరోజులకే సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలకు పగుళ్లు వచ్చాయన్నారు. సంబంధిత అధికారలు స్పందించి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు 2022–23 విద్యా సంవత్సరం ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూర్గ మహేందర్‌రెడ్డి గురువారం తెలిపారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన బోళ్ల సంజయ్‌కుమార్‌రెడ్డి, మాడోతు రామ్‌చరణ్, పేరాల అక్షయలను అభినందించారు. రూ. 12వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం మెరిట్ స్కాలర్‌షిప్ అందించనున్నట్లు తెలిపారు.హస్టల్ వసతి లేకుండా ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివితే రెండు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ ఇస్తుందని తెలిపారు.

రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి



భూదాన్‌పోచంపల్లి : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు



తుర్కపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘాల ప్రతినిధి బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న భువనగిరిలోని సాయి కన్వెన్షన్‌హాలులో నిర్వహించనున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను రెడ్లలోని పేదలందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో రెడ్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘాల నాయకులు నెల్లికొండి సురేందర్‌రెడ్డి, పాటి యాదిరెడ్డి, జిల్లా నాయకుడు ఎన్నెపల్లి లింగారెడ్డి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పగిళ్ల రాంరెడ్డి, రామసాని చంద్రశేఖర్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, కేసారం బాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, గంగిడి సుదర్శన్‌రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి, మద్ది చంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కొమిరెల్లి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: ఈ నెల 22న భువనగిరిలో నిర్వహించనున్న రెడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్ముల క్రిష్ణరెడ్డి, ఎలిమినేటి సుమన్‌రెడ్డి, బోరెడ్డి రాంరెడ్డి, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెంకట్ నర్సింహా రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

భువనగిరిటౌన్ : భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కామన్వెల్త్ క్రీడల్లో, ఒలంపిక్స్ క్రీడల్లో దేశానికి పథకాలు తీసుకువచ్చి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటితే బీజేపీ ఎంపీ క్రీడాకారులపై లైంగిక దాడికి పాల్పడి దేశ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేశారన్నారు. కార్యక్రమంలో మ ల్లేశం, పాండు, ఎల్లయ్య, అంజయ్య, యాదయ్య, నర్సింహ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

భువనగిరిటౌన్ : ఇటీవల ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో సీఈసీ విభాగంలో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన భువనగిరి పట్టణానికి చెందిన బింగి శ్రీనివాస్ కుమార్తె ప్రేమశ్రీని గురువారం కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. రూ.5వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సీసీ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 5వ వార్డులోని బీసీ కాలనీ, మహమ్మాయి కాలనీ, 6వ వార్డులోని రాంనగర్, 7వ వార్డులో సాయినగర్, 8వ వార్డులోని సీతావానిగూడెంలో ఇటీవల చేపట్టిన సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణం, గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వందశాతం సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి గునిగంటి మల్లేశ్, బండి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు వెడల్పుకు సంబంధించిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని కిసాన్‌నగర్ నుంచి అర్బన్‌కాలనీకి వెళ్లే మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, కౌన్సిలర్ అజీమోద్దీన్, నాయకులు కడారి వినోద్, చెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న యాకూబ్‌రెడ్డి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బీఆర్ఎస్‌కేవీ హమాలీ యూనియన్ నూతన కమిటీని గురువారం బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గొడిచెర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరిబాబు, ఉపాధ్యక్షులుగా డి.భిక్షం, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల సోమయ్య, కార్యదర్శిగా కూరెళ్ల రాములు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.రమేష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, బీమా పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అతి త్వరలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న టేకుమల సమ్మయ్య

యాదగిరిగుట్ట : మైనార్టీ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మైనార్టీ పాఠశాల, కళాశాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ టేకుమల సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన తెలంగాణ మైనార్టీ పాఠశాలల, కళాశాలల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, ఎస్‌డీ.జాంగీర్, ఎండీ గౌస్, వికాస్, ఆసీఫ్, పుణ్యవతి, సల్మా, రుక్షాన్, వెంకటేష్, రమాదేవి, సబియా, వాసవి, సఫీసు, విజయ, రేణుక, ఫర్జానా, సజీయా, సావిత్రి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

తుర్కపల్లి: మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను డీపీఓ సునంద గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పారిశుద్ధ్యం , పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు పడాల చంద్రం, కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తిస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం 27మందితో కూడిన పూర్తి మండల స్థాయి కమిటిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, గూడూరు వెంకట్‌రెడ్డి, నాయకులు రాసమళ్ల యాదయ్య, ఎండీ అక్బర్‌అలీ, లక్ష్మయ్య, బుజ్జి, నాను, బిట్టు, రాజు, సత్తన్న, నరసింహ, పాండ్, మెత్యా, బాలు తదితరలున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణ్‌చక్రవర్తి

మోత్కూరు : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బి.కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలో 14వ బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో బూత్ ఇన్‌చార్జ్ దబ్బెటి రమేష్, మన్నె మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ప్రీమియర్' వేతన ఒప్పందంపై సంతకాలు



వేతన ఒప్పంద పత్రాలు అందుకుంటున్న గొంగిడి మహేందర్‌రెడ్డి తదితరులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందుకూరులో గల ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ యాజమాన్యంతో 11వ వేతన ఒప్పందంపై జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో డీసీసీబీ చైర్మన్, టీఆర్ఎస్‌కేవీ యూనియన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్‌లు కలిసి హైదరాబాద్‌లో గురువారం ఒప్పంద సంతకాలు చేసుకున్నారు. ఎన్నడూ లేని విధంగా వేతన ఒప్పందం జరిగిందని,మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కందడి దశరథ రెడ్డికి చెందిన గేదె గడ్డి మేస్తూ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ తగిలింది. దీంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. 60వేలు ఉంటుందని ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

పల్లె రవికి సన్మానం

వలిగొండ : మండలంలోని సంగం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ ఆధ్వర్యంలో గురవారం తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన పల్లె రవిని కలిశారు . ఈసందర్భంగా పలువురు గీత కార్మికులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కాటం రాజు, కాసుల మల్లేష్ , కందుల తానీషా , పబ్బతి నర్సింహా , జంగయ్య , లక్ష్మణ్ , వెంకటేష్ పాల్గొన్నారు.

గనగాని మల్లేశం గౌడ్ దంపతులకు..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల విజేతల షీల్డ్స్ కోసం రూ.లక్ష అందజేసిన పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవి, జైగౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గనగాని మల్లేశం గౌడ్‌లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా , సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసీల్దార్ జయమ్మ, ఆర్ఐ యాదగిరి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

కొమురెల్లి కమలమ్మకు నివాళి

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొమురెల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందింది. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, రాజవర్ధన్ రెడ్డి , వెంకటరెడ్డి , వెంకటరెడ్డి , మల్లేశం, రమేష్ పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూములు కాపాడాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ గురువారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసస్వామికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గునిగంటి వెంకటేశ్ మాట్లాడుతూ మున్సిపల్‌కు చెందిన భూమిని మున్సిపల్ కమిషనర్ హద్దులు నాటి, బోర్డు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల మున్సిపల్‌కు చెందిన భూమిని కొందరూ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అన్యాక్రాంతమైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుక్క కుమార్, గునిగంటి సుభాష్, ముప్పిడి శ్రీనివాస్, బిట్ల గణేశ్, రుద్ర చందు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన కరంటోతు రాజేందర్‌నాయక్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 24వేల చెక్కును బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుల్తాన్ రాజు, నర్సింహ, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని పులిగిళ్లకు చెందిన వేముల మల్లయ్య ఇటీవల మృతిచెందాడు. మృతుడి కూతురు సంధ్యతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రులు గురువారం రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మత్స్యేందర్, రాహుల్, లక్ష్మణ్ , పవన్ , అక్షయ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్లలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం లక్ష్మీనర్సు గురువారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, ఉప సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ పండుగ

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలో గురువారం జరిగిన దుర్గమ్మ, నల్లపోచమ్మ, కాటమయ్య పండుగలను వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ పాండు, వెంకటేశం, స్వామి, నర్సింహ, పాశం శివానంద్, ఆదినారాయణ, జంగయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

చాడ గ్రామంలో..

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో దుర్గమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్గ ఎట్టమ్మ, శ్రీధర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, బిక్షపతి, బాలరాజు, ప్రభాకర్, మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బక్కారెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి

మోత్కూరు : పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కొణతం బక్కారెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో బక్కారెడ్డి 13వ వర్ధంతిని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, నాయకులు పెండెం వెంకటేశ్వర్లు, తాడూరి లక్ష్మీనర్సయ్య, కడమంచి వీరస్వామి, అన్నెపు కృష్ణయ్య, గొలుసుల యాదగిరి, పాషా, సత్యనారాయణ, మల్లేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మన్న సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : సమ సమాజ స్థాపనకు తన ప్రాణాలను అర్పించిన విప్లవోద్యమ అరుణతార ధర్మన్న సేవలు చిరస్మరణీయమని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని టంగుటూరు గ్రామంలో అఖిల భారత రైతుకూలి సంఘం డివిజన్ అధ్యక్షుడు, టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ ఇక్కిరి ధర్మన్న 18వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముందు అమరుల స్థూపం వద్ద జెండా ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పరితపించిన గొప్ప విప్లవ నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సహదేవ్, నాయకులు కల్లెపు అడవయ్య, గడ్డం నాగరాజు, ఇక్కిరి శ్రీనివాస్, సిద్దేశ్వర్, సర్పంచ్ సమరసింహారెడ్డి, బాలమల్లేష్, సిద్దులు, మురళి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.